# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2024 AUGUST | NO. 09


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 85:1-9

1. యెహోవా, నీవు నీ దేశము ఎడల కటాక్షము చూపియున్నావు చెరకుపోయిన యాకోబు సంతతిని నీవు వెనుకకు రప్పించియున్నావు.
2. నీ ప్రజల దోషమును పరిహరించియున్నావు వారి పాపమంతయు కప్పి వేసియున్నావు
3. నీ ఉగ్రత అంతయు మానివేసియున్నావు నీ కోపాగ్నిని చల్లార్చుకొని యున్నావు
4. మా రక్షణకర్తవగు దేవా, మా వైపునకు తిరుగుము. మా మీదనున్న నీ కోపము చాలించుము.
5. ఎల్లకాలము మా మీద కోపగించెదవా? తరతర-ములు నీ కోపము సాగించెదవా?
6. నీ ప్రజలు నీయందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రదికింపవా?
7. యెహోవా, నీ కృప మాకు కనుపరచుము నీ రక్షణ మాకు దయచేయుము.
8. దేవుడవైన యెహోవా సెలవిచ్చుమాటను నేను చెవిని బెట్టెదను ఆయన తన ప్రజలతోను తన భక్తులతోను శుభ వచనము సెలవిచ్చును వారు మరల బుద్ధిహీనులు కాకుందురు గాక.
9. మన దేశములో మహిమ నివసించునట్లు ఆయన రక్షణ ఆయనకు భయపడువారికి సమీపముగా నున్నది.

# పురోగతికి ప్రభువు!

## THE LORD OF BREAKTHROUGHS! (2 samuel 5:20)

## బయల్పెరాజీము

గౌరవనీయులైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



ప్రతిధ్వనించు పిలుపు కుటుంబ సభ్యులందరికి నా శుభములు. ఈ పుటల ద్వార మీ అందరితో సంబంధము కలిగియుండుట అనేది ఎల్లప్పుడు గొప్ప సంతోషమైయున్నది. వేసవికాలము ముగింపునకు వస్తుండగా, మనము నూతన కాలములోనికి అడుగు పెట్టబోవుచున్నాము. ప్రతి కాలము దానియొక్క అందమును అది కలిగియున్నది. అభివృద్ధి చెందుటకై మనము వేడిని మరియు వర్షము అను రెండింటిని అవసరమై యున్నాము. దేని కాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు (ప్రసంగి 3 : 11). సొలొమోను చెప్పిన విధముగా, సూర్యుని క్రింద ప్రతి దానికి కాలము మరియు సమయము ఉన్నది. ఈ సంవత్సరములో ఇంతవరకు మీరు అనుభవించిన కాలము ఏమిటో నేను ఎరుగను, అయితే ఉత్తమమైనది ఇంక రాబోవుచున్నదని జ్ఞాపకము ఉంచుకొనుము. దేవుని వాగ్దానములను హత్తుకొనుటకు నేర్చుకొనుటయే కీలకమైన అంశము. తరచుగా, మనము దేవుని వాగ్దానములను గురించి ఎరిగినవారమే అయితే వాటిని మన స్వంతము చేసుకోవడానికి ఇబ్బంది పడుచున్నాము.


తరువాయి భాగము 3వ పేజిలో





ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*

REACHING NATIONS





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**HON. MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran



**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call


**దేవుడు నా ప్రార్థనను త్రోసి వేయలేదు నా యొద్ద నుండి తన కృపను తొలగింపలేదు, ఆయన సన్నుతింపబడునుగాక! - కీర్తనలు 66 : 20.**

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో ప్రతిధ్వనించు పిలుపు ప్రధానకార్యాలయము నుండి మీకు మరియు మీ ప్రియులకు హృదయపూర్వక శుభములు తెలియజేయుచున్నాము.

మీరు మాకు నిజముగా ఎంత ప్రత్యేకమైనవారో తెలియజేయుటకు కోరుకొనుచున్నాము! సంవత్సరముల-నుండి, మీరు, మీ తలిదండ్రులు మరియు అవ్వ తాతలతో, ప్రతిధ్వనించు పిలుపు వద్ద మాతో ఆత్మీయ ప్రయాణమును చేశారు అనగా 1969వ సంవత్సరములో అది ప్రారంభము చేసినప్పటి నుండి.

ప్రతిధ్వనించుపిలుపు మరియు దాని యొక్క వివిధ పరిచర్యలు ఆగష్టు 10వ తేదిన 56వ సంవత్సరములోనికి ప్రవేశించుచుండగా, మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నమ్మకత్వమును మరియు విజయమును ఉత్సాహముగా సంవత్సరములన్నియు మీతో జరుపుకొనుటకు మేము మీతో చేతులు కలుపు-చున్నాము. దేవుని మరియు మనిషి దృష్టిలో మా అత్యల్ప ప్రాముఖ్యతను గుర్తించి మీరు మాపట్ల తిరుగులేని దయను చూపించినందుకు మేము హృదయపూర్వకముగా మెచ్చుకొనుచు మరియు మీకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. మీ ప్రార్థనలు, చందాలు, మరియు సహకారము మాకు ఎంతో ప్రోత్సాహమును కలిగించాయి. దేవుడు పరలోకపు వాకిళ్లను విప్పి మీ మీద కూడ తన సమృద్ధి ఆశీర్వాదములను కుమ్మరించాలనేది నా ఆసక్తితో కూడిన ప్రార్థన.

దేవుని చిత్తమైతే, మేము ఆగష్టు 9నుండి 11 వరకు ఈ సంవత్సరము నిరాడంబరమైన పద్ధతిలో మా 56వ వార్షికోత్సవ సువార్త సభను నిర్వహించాలని అనుకున్నాము. కార్యక్రమములో సాయంత్రపు సువార్త సభలు, యౌవన-స్థుల కార్యక్రమములు మరియు మా ప్రధాన కార్యాలయము వద్ద పిల్లల కార్యక్రములు ఉంటాయి. మీరు చెన్నై పట్టణమును దర్శించుచు ఉన్నట్లయితే, మేము హృదయపూర్వకముగా మిమ్ములను హాజరగుటకు ఆహ్వానించు-చున్నాము.

విపరీతమైన వేడుకలు జరుపుకొనుటకు మాకు కావలసినవి మా దగ్గర లేనప్పటికి, మన నమ్మదగిన యజమానుడైన యేసుక్రీస్తు యొక్క మహిమను ప్రకటించుటకు మేము నిర్ణయించుకున్నాము, ఈ దినములలో మాకు అందుబాటులో ఉన్న వనరులను మేము ఉపయోగించుకుందుము.

మా మిషన్ కేంద్రములను దర్శించుటకు మేము బయలుదేరుచుండగా, మేము ఉత్తరభారతదేశములోని గుజరాత్ రాష్ట్రమునందు ఇటీవల డుమ్డ మరియు అకిర్పడ అనే పేరులు గల రెండు మారుమూల గ్రామములను జూన్ 28 నుండి 30, 2024 వరకు దర్శించాము. భారతదేశము మరియు ఇతర దేశములలో అనేక స్థలములను దర్శించుటకు మేము ప్రణాళికలను కలిగియున్నాము. మా ప్రయాస విషయములో మీ ప్రార్థనలను మేము ఎంతగానో మెచ్చుకొనుచున్నాము.

దేవుని కృపచేత, మేము నిరంతరము సువార్తను ప్రకటించుచు, నాయకులకు తర్ఫీదును ఇచ్చుచు మరియు మేము వెళ్లిన ప్రతిచోట సంఘములను స్థాపించుచున్నాము, ఇదంతయు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు మహిమకొరకు.

మా కుటుంబములు మరియు పరిచర్యలలో శ్రమలు మరియు శోధనలు అనేకము మేము ఎదుర్కొనుచున్నప్పటికి, మీ తిరుగులేని సహకారమునకై మేము మీకు ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము. మేము మీతో చేయి చేయి కలుపుతు ముందుకు సాగుదుము. మీ ఆలోచనలలో మమ్ములను మీరు దయచేసి ఉంచుకొనుము మరియు ప్రభువు మిమ్ములను నడిపించిన విధముగా ప్రవర్తించండి. మిమ్ములను మేము మా హృదయములలో ఉంచుకొని మీ కొరకు మేము ప్రార్థనలను చేయుదుము.

ప్రేమ మరియు ఆశీర్వాదములతో,

క్రీస్తుయేసునందు మీ సేవకులు,
పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

(+91) 98412 71858 / 98410 71858, E.mail : sam@echoofhiscall.org


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

మన జీవితములలో ప్రత్యక్షమగు దేవునియొక్క వాగ్దానములను గురించి సాక్ష్యమిచ్చుటకు వారములు, నెలలు, సంవత్సరములు లేక దశాబ్ధములు కూడ పట్టవచ్చును. తన జీవితమునకు సంబంధించిన ప్రవచనము నెరవేర్చబడుట చూచుటకు దావీదు 15 సంవత్సరములనుండి 20 సంవత్సరములకంటే ఎక్కువగా వేచియున్నాడు, అనగా సమూయేలు అభిషేకించినది మొదలుకొని ఇశ్రాయేలు రాజు అయ్యేంతవరకు. దేవుడు త్వరపడడు లేక ఆలస్యము చేయడు, ఆయన తన పరిపూర్ణ సమయ ప్రకారముగా పనిచేయును. దేవుడు నిర్ణయించిన తన సమయములో తన ప్రణాళికను ఏ విధముగా వెల్లడిపరస్తాడో చూచుటకు మనము ఓపికతో వేచియుండాలి. దావీదు దీనిని గ్రహించాడు, ఇందుకే అతడు తరచుగా కీర్తనలలో తనకు తాను జ్ఞాపకము చేసుకున్నాడు అదేమనగా ప్రభువు కొరకు ఎదురుచూడుము. ఈ ముఖ్యాంశము అతని యొక్క అనేక కీర్తనలలో పునరావృతమవుతుంది. దేవుని గుణములను గురించి దావీదు యొక్క వివరణలు బైబిలులో అసమానము. ప్రార్థన ఆలకించు దేవుడు, మన కన్నీళ్లను దాచిపెట్టువాడు, కాపరి, ఆశ్రయము, భద్రత కల్పించు ప్రదేశము, మార్గదర్శి, స్నేహితుడు, తల్లి, తండ్రి, భర్త, చెలికాడు, కొండ, నీడ. ఆయన పేర్లు ప్రత్యేకముగా అతని జీవిత అనుభవములను తెలియజేస్తాయి. నాకు ప్రతిధ్వనిస్తున్న ఒక పేరు ఏమనగా బయల్పెరాజీము దీనిని మనము 2 సమూయేలు 5:20వ వచనములో కనుగొంటాము, అర్థము ఏమనగా పురోగతికి ప్రభువు. జలప్రవాహములు కొట్టుకొనిపోయి దాని మార్గములోని ఆటంకములను ఏ విధముగా తొలగిస్తాయో, అదే విధముగా దేవుడు ఆటంకములను తొలగించి పురోగతిని తీసుకొని వస్తాడు. ఇది చాలా లోతైన శక్తిగల నామము.

వ్యక్తుల, వ్యాపారముల, గృహముల పేర్లను దర్శనము ప్రకారము పెట్టినప్పుడు వాటిలోని అర్థము మరియు శక్తిని తెలిపే ఒక ఆచారముగా ఉంటుంది. పేర్లను పెట్టునప్పుడు, దేవుని నుండి జ్ఞానమును పొందుకోవాలి అనేది సలహా, ఏలయనగా పేర్లు ప్రత్యేకమైన అభిషేకమును కలిగియున్నాయనేది విశ్వాసము. బైబిల్‌లో, పేర్లు తరచుగా లోతైన ప్రాముఖ్యతను కలిగియున్నాయి.

## రెఫాయిము లోయ!

బయల్పెరాజీము అనే పేరును గురించిన కొంత నేపద్యమును నేను తెలియజేస్తాను.

2వ సమయేలు 5వ అధ్యాయమునందు దావీదు ఇశ్రాయేలు రాజుగా అభిషేకించబడుట అనేది అతని జీవితములో కీలకమైన అంశముగా గుర్తించబడినది. దేవుని మంచితనమును ఆనందించవలసియున్నప్పటికి మరియు జీవవృక్షమును (సామెతలు 13:12) పోలిన నెరవేర్పును అనుభవించవలసియున్నప్పటికి, దావీదు వెంటనే సవాళ్లను ఎదుర్కొన్నాడు. సాతాను, అబద్ధికునిగా మరియు గర్జించు సింహముగా చిత్రీకరించబడ్డాడు, దావీదు యొక్క సమాధానమును, సంతోషమును మరియు ఆనందమును ఆటంకపరచుటకు వెదకాడు, అతనిమీద కుమ్మరించబడిన ఆశీర్వాదములను తక్కువ అంచనా వేయుటకు సాతాను కార్యము చేశాడు.

దావీదు అభిషేకమును గురించి విన్న ఫిలిష్తీయులు రెఫాయీము లోయలోనికి వచ్చారు, యుద్ధవీరులు తిరుగులాడు యుద్ధ రంగమును ఇది సూచిస్తుంది.

### (1) దేవుని ప్రణాళికలో ఉండుట అనేది సాతాను దృష్టిని ఆహ్వానిస్తుంది!

శత్రుసైన్యముచేత ఇటువంటి వ్యూహాత్మకమైన ఎత్తుగడ దేవుని చిత్తములో ఉన్నప్పుడు వ్యతిరేకత ఎదురు అవ్వడమును ఇది సూచిస్తుంది. సంభవింపబోవు అపాయమును దావీదు గుర్తించి యుద్ధ రంగములోనికి వెళ్లకముందే దేవుని సహాయమును వెదకాడు, దేవుని ప్రణాళికమీద ఆధారపడుటను ఇది తెలియజేస్తుంది.

చుట్టబడి మరియు త్రొక్కబడునట్లు భావించవలసినప్పటికి, విశ్వాసులు సైన్యములకు అధిపతియైన దేవుడు సర్వాంతర్యామి అని జ్ఞాపకము చేసుకొనుటకు ప్రోత్సహించబడ్డారు. రెఫాయీము లోయ సాతాను దుర్గముగా గ్రహించబడినప్పటికి, ఈ స్థలము దేవుడు జోక్యము చేసుకున్న స్థలముగా మార్పు చెందినది జల ప్రవాహములు కొట్టుకొనిపోయినట్లే ఈ వ్యతిరేకతను దేవుడు విరుగగొట్టాడు. ఈ విజయము బయల్పెరాజీమువలె దేవుని పాత్రను నొక్కి చెప్పినది, పురోగతి యొక్క ప్రభువైయున్నాడు, స్పష్టమైన ఓటములను ప్రతిధ్వనించు విజయములుగా త్రిప్పు సామర్థ్యము గలవాడు.

ప్రియమైన స్నేహితులారా, మీరు ఎక్కడ ఉన్నప్పటికి, మీకుగా మీరు ఎటువంటి పరిస్థితులను కనుగొన్నప్పటికి, మీరు ధైర్యముగా, బలముగా మరియు దిగులుపడకుండ ఉండుము అని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను, మనము పురోగతి యొక్క ప్రభువును సేవించుచున్నాము! ఆయన మన ముందు వెళ్లి మన శత్రువులను ఓడించునని మనకు నిశ్చయముగా చెప్పుచున్నాడు. ఫిలిష్తీయులమీద దేవుడు దావీదునకు అనుగ్రహించిన విజయము ఎంతో ప్రాముఖ్యమైనది, అన్ని ఆటంకములను దాటుకొని ప్రవహించిన శక్తివంతమైన నీటిని పోలినది. ఇందుకోసమే దావీదు ఈ విజయముతో కూడిన స్థలమునకు పురోగతుల స్థలముగా నామకరణము చేశాడు.

ప్రియ స్నేహితులారా, ఇది మీ పురోగతుల స్థలమై యున్నదని జ్ఞాపకము ఉంచుకొనుము! ప్రార్థించుము, దానిని మీ స్వంతమైనదిగా చెప్పుము, ఒప్పుకొనుము మరియు నిశ్చయతతో దానిని ప్రకటించుము, ఇది నా పురోగతుల కాలము. బయల్పెరాజీము నన్ను నడిపించును, నాకు, నా కుటుంబమునకు, నా వ్యాపారము, నా పిల్లలు, నా పరిచర్యకు వ్యతిరేకముగా రూపించబడిన ప్రతి ఆయుధమును నాశనము చేయును, ఆయన బయల్పెరాజీము. ఎదురులేని విశ్వాసముతో దానిని గట్టిగా చెప్పుము. ప్రస్తుత పరిస్థితిపై దృష్టిని పెట్టవద్దు, ప్రభువు యొక్క ప్రణాళికల యందు విశ్వాసముంచుము. యెరికో గోడ చుట్టు ఏడు రోజులు ఇశ్రాయేలీయులు తిరుగుట అశాస్త్రీయముగా కనిపించినట్లు, మనము మన స్వంత బుద్ధిమీద ఆధారపడకూడదు. తన చేతిలో ఉన్న కఱ్ఱచేత దేవుడు తన ప్రజలను విడిపిస్తాడు అని విశ్వసించడానికి మోషేకు అశాస్త్రీయముగా ఉండివుండవచ్చును. విశ్వాసము యొక్క కన్నుల ద్వార విషయములను చూడు, దేవుడు బయల్పెరాజీము అని విశ్వసించుము, మన శత్రువులను జయించుటకు ముందుకు వెళ్లుచున్నాడు. ఆమేన్!

## (2) మెరుపు దాడి చేయబడినప్పుడు, దేవుని సన్నిధికి వెళ్లుము!

మెరుపు దాడులను ఎదుర్కొన్నప్పుడు మరియు పాపము అనే చక్రములో చిక్కుకొన్నప్పుడు లేక స్తబ్ధతలో ఉన్నప్పుడు, పురోగతి కొరకు మనము ఖచ్చితముగా దేవుని సన్నిధిని వెదకాలి. శత్రువుల చేత తాను చుట్టబడ్డానని దావీదు గ్రహించిన తరువాత, సహాయము కొరకై దేవుని వైపునకు తిరిగాడు. మనము మన సమస్యలను మొదట స్పందించవలసిన రీతిలో ప్రభువు దృష్టికి తీసుకొని వస్తున్నామా? మీ కార్యములు, తిరోగమనమును దేవుని దుర్గమునకు అప్పగించుము, మరియు ఆసక్తితో ప్రార్థన చేయుము. ఆయన సన్నిధిని వినయముతో సమీపించుము, అడుగడము, వెదకడము, మరియు ఆయన తలువులను తట్టడము. ప్రభువు నామము బలమైన కోట, నీతిమంతుడు అందులోనికి పరుగెత్తును.

తాను శత్రు సైన్యము చేత చుట్టబడ్డానని తనను తాను కనుగొన్నప్పుడు దావీదు దేవుని సలహా కొరకు వెదకాడు, దేవుడు జోక్యము చేసుకోవాలని ప్రార్థనలో వినయముతో మోకరించాడు. 2వ సమూయేలు 5:19వ వచనములో, దేవుడు జవాబును ఇచ్చాడు అని వ్రాయబడినది. మన ప్రార్థనలను విని జవాబును ఇచ్చు దేవుడిని మనము ఆరాధించుచున్నాము, అయితే ఆయన మనము సమీపించుట అనేది ఆసక్తితో ఉండాలి. పురోగతి సాధించుటకు, ఒకరు ఇబ్బంది కలిగించు వాటినన్నిటిని ప్రక్కన బెట్టి, ఉద్దేశపూర్వకముగా కేంద్రీకరిస్తు తీవ్రతను కనబరచాలి మరియు ఆయన నుండి జవాబు వచ్చువరకు కదలకుండ ఆయన సహాయము కొరకు నిరంతరము వెదకాలి. పరిస్థితి యొక్క ఆకర్షణ గొప్పదిగా మరియు మన ప్రార్థనలు ఎంతో ఆసక్తికరముగా ఉండాలి. విశ్వాసుల సమూహముతో ఒకరి బంధముతో బలపర-చడము కూడ చాలా ప్రాముఖ్య-మైనది.

## (3) రెఫాయీము లోయనుండి బయల్పెరాజీమునకు వెళ్లుట-రూపాంతర మార్పు!

ఫిలిష్తీయులు రెఫాయీము లోయలో దాగియున్నారు, దావీదునకు హాని కలుగజేసి మరియు అతనిని అడ్డుకొనుటకు వెదకారు. సూచనగా, రెఫాయీము లోయ ఒకరి జీవితములో దేవుని ఉద్దేశమును ఆటంకపరచుటకు, వారి పిల్లలను మరియు పిలుపును కూడ ఆటంకపరచుటకు, కీడు చేయుటకు సాతాను తనకుగా తాను దాగుకొను స్థలమై యున్నది. ఓటమి, విఫలత మరియు నిరాశ అనే ఈ లోయలో కొందరు తమను తాము కనుగొనవచ్చును, ఇది వారి శత్రువులు ఓడిపోయి భయములో పరుగెత్తు స్థలముగా ఉంటుంది. గర్జించు సింహమువలె శత్రువుల యొక్క కష్టమైన స్థలమైనప్పటికి, ఇది చాలా స్పష్టముగా దేవుడు ప్రాముఖ్యమైన విజయమును కూర్చు స్థలమైయుంటు-న్నది- ఆటలాడు మైదానము- విజయమును మార్చునదై యుండును.

## బయల్పెరాజీము!

బయల్పెరాజీము అనేది ఫిలిష్తీయుల దేవుని పేరు ప్రకారముగా దావీదు చేత పేరు పెట్టబడిన స్థలమై ఉంటున్నది. బయలు, ఒక ముఖ్యమైన స్థలమును సూచిస్తుంది ఇక్కడే శత్రువు యొక్క స్పష్టమైన బలమును దేవుని యొక్క జోక్యము ద్వార కొట్టబడినది. శత్రువు యొక్క దుర్గము మీద నిలుచు దేవుని యొక్క శక్తికి ఇది ఒక నిబంధనగా ఇది సేవచేస్తుంది. నేడు, దేవుడు శత్రువు ఎక్కడైతే పట్టు కలిగియున్నాడని మనము అను-కుంటామో అదే ప్రదేశములలో మనకు ఆయన పురోగతిని అనుగ్రహిస్తాడు. దావీదు ఉదాహరణలాగ, మనము మన జీవితముల పట్ల ఆయన యొక్క సంపూర్ణ ప్రణాళికలను గ్రహించడములో విఫలమవుతాము ఏలయనగా మనకు బదులుగా దేవుడు చేయు అదృశ్య కార్యముల పట్ల మనము పరిమితి జ్ఞానమును కలిగియున్నాము. ప్రభువు యొక్క నమ్మకత్వముమీద విశ్వాసముంచుట అనేది మన జీవితములోని సవాళ్లతో కూడిన యుద్ధ రంగములో కూడ విజయమును సాధించునట్లు నడిపిస్తుంది.

దేవుని యొక్క దూతల సైన్యము ఇశ్రాయేలు సైన్యమును నడిపించినప్పటికి, ఆయన మీ జీవితములో ఎంతో చురుకుగా పనిచేస్తు మీరు ఎంతో కాలమునుండి ఎదురుచూస్తున్న బ్రహ్మాండమైన విజయమును తీసుకొని వస్తాడు. ఈ సూత్రము గొప్ప ప్రాముఖ్యతను కలిగి-యుంటుంది ఏలయనగా తరచుగా, దేవుడు మన జీవితములలో సంఘటనలను కూర్చుచుండగా, మనము ఆయన జోక్యము చేసుకోవడము లేదని విడిచిపెట్టాడని భావించుచు తప్పుగా అర్థము చేసుకొనవచ్చును.

ప్రభువునందు ప్రియమైన సహోదరీ మరియు సహోదరీమణులారా, దీనిని ధైర్యముగా ప్రకటించుము, ఇది నా పురోగతి సమయము. ఈ రోజు నా విజయ ప్రారంభమును గుర్తిస్తుంది. దేవుడు రెఫాయీము లోయను దావీదు కొరకు బయల్పెరాజీముగా మార్చాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు
నెహెమ్యా బైబిల్ కళాశాల, చెన్నై
ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS
మీడియమ్: హిందీ
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 54 years
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
డిప్లమో ఇన్ థియాలజీ
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఆగష్టు 19 2024 నుండి 18 2024 సెప్టెంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఆగష్టు 19. మా నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులను మరియు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 20. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగ-స్వాములు మరియు వారి కుటుంబ సభ్యుల పట్ల ఆయన కృపను బట్టి

ఆగష్టు 21. సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో అనగా ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికకు సహకరించు ఉపసంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 22. ఏకమనస్సుతో వారి విధులను నిర్వహించు సమర్పణ కలిగిన ఉద్యోగులతో మమ్ములను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 23. ప్లేట్ మేకర్స్, ప్లేట్ గ్రైండర్స్, ప్రింటింగ్ ఇంక్ సరఫరా చేయువారు, స్క్రీన్ ప్రింటర్స్‌నుండి బాహ్య పరమైన సహకారముతో మా ప్రతి-ధ్వనించు పిలుపు పరిచర్యలను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 24. మాకు నైతికముగా మరియు ఆర్థికముగా సహకారము చేయు భాగస్వాములతో మమ్ములను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 25. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉద్యోగులు మరియు విద్యార్థులను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 26. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు కరస్పాండెన్స్ కోర్సులను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 27. మిషన్ పనివారినుండి గొప్ప సమర్పణను బట్టి

ఆగష్టు 28. ఆగష్టు 2024, 10వ తేదిన నిర్వహించిన మా 56వ వార్షికోత్సవ ఉత్సవములను ఆశీర్వదించినందుకు

ఆగష్టు 29. మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబము పట్ల ఆయన శ్రద్ధను బట్టి

ఆగష్టు 30 సూరత్, గుజరాత్‌నకు రెవరెండ్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు సమూహము మిషన్ ప్రయాణము పూర్తి చేసిన కారణమును బట్టి

ఆగష్టు 31. గత నెలలో మా అక్కఱలను తీర్చినందుకు

సెప్టెంబర్ 01. మా సంఘములకు నూతన వ్యక్తులు వస్తున్నందుకై

సెప్టెంబర్ 02. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల నూతన అడ్మిషన్లను బట్టి

సెప్టెంబర్ 03. మా ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను కాపాడు-చున్నందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

సెప్టెంబర్ 04. తన యొక్క పలురకముల పరిచర్యల కొరకు నూతన దర్శనములతో మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ ఆశీర్వదించబడునట్లు

సెప్టెంబర్ 05. ప్రతిధ్వనించు పిలుపు యొక్క ప్రధాన సంఘము మరియు దాని శాఖల విశ్వాసుల మరియు వారి కుటుంబ సభ్యుల క్షేమము కొరకు

సెప్టెంబర్ 06. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపై ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు

సెప్టెంబర్ 07. మా పరిచర్య విస్తరణలు మరియు ప్రపంచ వ్యాప్తముగా సువార్త వ్యాపించడము కొరకు

సెప్టెంబర్ 08. ఎటువంటి మార్పు చేయకుండ క్రైస్తవ ప్రసంగీకులు సువార్తను ప్రకటించునట్లు

సెప్టెంబర్ 09. అన్ని దేశముల ఐక్యత మరియు సమాధానము కొరకు

సెప్టెంబర్ 10. మా ప్రింటర్, అసిస్టెంట్ ప్రింటర్ మరియు ముద్రణా-యంత్రములోని ఉద్యోగస్థులందరికొరకు

సెప్టెంబర్ 11. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులు సమస్త కీడులనుండి కాపాడబడునట్లు

సెప్టెంబర్ 12. మా పరిచర్య కార్యక్రమములు మరియు విస్తరణల కొరకు

సెప్టెంబర్ 13. భారతదేశములోని సువార్త అందని ప్రదేశములకు సువార్తను అందించే విషయమై

సెప్టెంబర్ 14. ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల క్షేమము కొరకు

సెప్టెంబర్ 15. మద్యానికి బానిసైన ప్రతి ఒక్కరిని మరియు చెడు పనులు చేయువారిని ప్రభువు మారుమనస్సులోనికి తీసుకొనివచ్చుటకు

సెప్టెంబర్ 16. మా నెహెమ్యా బైబిల్ కళాశాలలో అధికముగా నూతన విద్యార్థులు ప్రవేశించునట్లు

సెప్టెంబర్ 17. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబముల యొక్క క్షేమము కొరకు

సెప్టెంబర్ 18. దేవుడు ఈ నెలలోని అక్కఱలను తీర్చునట్లు

4వ పేజి తరువాయి భాగము...

ఈరోజు దేవుడు మనలో ప్రతి ఒక్కరికి అదే పనిని చేయుటకు సిద్ధముగా నిలుచున్నాడు.

2 సమూయేలు 5 : 21వ వచనములో మనము ఈ విషయములకు సాక్ష్యులముగా ఉన్నాము ఫిలిష్తీయులు తమ బొమ్మలను అచ్చట విడిచిపెట్టి పారిపోగా దావీదును అతని వారును వాటిని పట్టుకొనిరి.

ప్రభువు మీ ముందు వెళ్లాలని అనగా కష్టములు అను మీ లోయలను సమృద్ధి ఆశీర్వాదము అను స్థలములుగా మార్చాలని మరియు శత్రువులు విడిచిపెట్టిన సమస్తమును మీరు పట్టుకొనుటకు ఆయన మిమ్ములను బలపరచాలని నేను ప్రార్థించుదును. శత్రువు మీమీద కనికరములేకుండ దాడిచేయుట మీరు కనుగొన్నప్పుడు, ధైర్యము తెచ్చుకొనుము, మీరు సరియైన స్థలములో ఉన్నారు- దేవుడు మీ జీవితములో ఆశ్చర్యకార్యములు చేయుచున్నారు.

మన శత్రువులు దేవుని జోక్యముచేత వెనుకకు మరలుచున్నారు మరియు కొట్టబడ్డారు. దావీదు సైనికులు వారిని వ్యతిరేకించినవారిని మరియు ప్రతిదానిని అగ్నిచేత కాల్చివేశారు, దేనిని మిగుల్చలేదు వారు లేచినప్పుడు బూడిద మాత్రమే చూడగలిగారు.

************

# మేలుచేయుటకై యెహోవా మీతో కూడ ఉండును!

**(2వ దినవృత్తాంతములు 19 : 11)**

(సంఘమునకు పాస్టర్ యస్ శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము)

నమ్మకమైన జీవితమునకు ప్రతిఫలమును తరచుగా బాహ్యపరముగా చూడలేము. మనము అబద్ధములలో మరియు శూన్యతలో మనుష్యులు గొప్ప సఫలతతో జీవించుటను చూడగలము. ఇది మనలను ఆలోచింపజేస్తుంది, నమ్మకమైన జీవితము జీవించటములో ఉన్న ఉపయోగము ఏమిటి? అయితే దినములు గడుచుకొలది, నమ్మకమైనవారు, దేవుని సహాయమును సమృద్ధిగా పొందుకొందురు. నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును (సామెతలు 28:20).

1. దేవుడు వెంటనే వారి ప్రార్థనలను వింటాడు.
2. దేవుడు వారి మనవులను అంగీకరించును.
3. వారు అపాయములో ఉన్నప్పుడు ప్రభువు దూత వారికి సహాయము చేయుటకు సిద్ధముగా ఉంటాడు.

రాజైన హిజ్కియా దేవుని యెదుట నీతిమంతునిగా ఉండెను. అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినవాడు, అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడునులేడు. అతడు యెహోవాతో హత్తుకొని, ఆయనను వెంబడించుటలో వెనుక తీయక ఆయన మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని గైకొనుచుండెను. కావున యెహోవా అతనికి తోడుగా ఉండెను, తాను వెళ్లిన చోట నెల్ల అతడు జయము పొందెను...... (2 రాజులు 18:5-7).

2వ రాజులు 20వ అధ్యాయములో, అదే రాజు మరణకరమైన రోగముతో ఉండుటను మనము చూస్తాము. హిజ్కియా తన ముఖమును గోడ తట్టు త్రిప్పుకొని ప్రభువునకు ఈ విధముగా ప్రార్థించాడు - యెహోవా, యథార్థహృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో ....... (2వ రాజులు 20:3).

ముందటి దినములలో, మేము మా మాసపత్రికను ఒక క్రైస్తవ ముద్రణాయంత్రములో ముద్రించుచుంటిమి. ఒకసారి ఆ ముద్రణాయంత్రము యొక్క సూపర్వైజర్ నాతో ఈ విధముగా చెప్పాడు- పాస్టర్, లోకసంబంధులనుండి మేము ఆర్డర్ తీసుకొన్నప్పుడు వారు దానికి ధనమును చెల్లిస్తారని మేము నిశ్చయతను కలిగియున్నాము అయితే మేము దేవుని సేవకులకొరకు ఏదైనా చేసినప్పుడు, వారినుండి ధనమును పొందుకొనుట అనేది చాలా కష్టము. వారి దగ్గర ధనము ఉన్నప్పటికి, వారు చెల్లించుటకు అయిష్టము చూపుచున్నారు. వారు దేవుని కొరకు ఏ విధముగా పనిచేయుచున్నారు అని నేను ఆశ్చర్యపోవుచున్నాను!

బైబిలులో నమ్మకమైనవారు మరియు యథార్థపరులు ఉండుట మనము కనుగొందుము - నమ్మకత్వమునకు మరియు మేలునకు మధ్య చాలా దగ్గరి సంబంధము ఉన్నది 2వ దినవృత్తాంతములు 19 : 11వ వచనములో యెహోవా మేలుచేయుటకై మీతో కూడ ఉండును అని మనము చూస్తాము. 15వ కీర్తన 1,2 వచనములలో మనము ఈ విధముగా చదువుదుము.

తరువాయి భాగము 8వ పేజిలో


## నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల

చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

**మీడియమ్: తమిళ్**

**అడ్మిషన్‌కొరకు త్వరపడండి!**

అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**డిప్లమో ఇన్ థియాలజీ**

**అర్హత : 10వ తరగతి మరియు దానిపైన**

సంప్రదించుటకు. The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI-600 005, INDIA.
PHONE:(+91-44) 2852 8282, Cell: (+91) 98410 71852/95661 31858
E.mail: sam@echoofhiscall.org/website: www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ముల‌ను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

### ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

### పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

## (పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

## చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

**యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు,
.... సొమ్మసిల్లక నడిచిపోవుదురు. - యెషయా 40 : 31.**

1972వ సంవత్సరములోని నా తొలిదినములయందు, చెన్నైలోని సైదాపేట అని పిలువబడిన స్థలములో ఒక సువార్త క్రూసేడును నిర్వహించుటకు ప్రభువు ఆత్మ చేత ప్రేరేపింపబడితిని. మేము వాల్ పోస్టర్ల ద్వారా, హ్యాండ్ బిల్స్ అను మొదలగువాటి ద్వార చాలినంత ప్రకటనలు చేసి క్రూసేడుకొరకు ప్రజలను ఆహ్వానించాము. నాతోటి సహకారులతో కలసి నేను ఎంతమందిని వీలైతే అంతమందిని తీసుకొని వచ్చుటకు ప్రయత్నము చేశాము.

ఈ ప్రత్యేక కార్యక్రమమునకు గాను విస్తారమైన ప్రార్థనలు చేయబడ్డాయి. నా స్నేహితులలో కొందరు వారి సంగీత సాధనములను మరియు ప్రత్యేక పాటల కాగితములను తీసుకొనివచ్చారు. క్రూసేడు ప్రారంభ సమయములో, ఎవరైనా అక్కడికి వచ్చుటను మేము చూడలేకపోతిమి. అయితే మేము చాలా సేపు ప్రజలకొరకు వేచియుంటిమి. తుదకు ఇద్దరు సహోదరులు క్రూసేడుకు హాజరగుటకు వచ్చిరి. క్రూసేడు కొరకు చాలా కష్టపడిన నా తోటి సహోదరులు చాలా బాధ పడ్డారు. ఎందుకు దేవుడు మన నిజ ప్రార్థనలు విని జవాబు ఇవ్వలేదు మరియు మన కష్టమును ఘనపరచలేదని నాతోటి పనివారు అడిగారు. దేవుడు తన జవాబును తన మార్గములో కలిగియున్నాడని నేను వారికి చెప్పాను. నేను నిజముగా నా నిరీక్షణను కోల్పోలేదు. నేను నా దేవుడైన యెహోవానుబట్టి ధైర్యము తెచ్చుకొన్నాను (1 సమూయేలు 30:6).

ఏది ఏమైనా, మేము ఆరాధన కార్యక్రమమును మేము నిర్వహించాము మరియు నేను శక్తివంతమైన వర్తమానమును బోధించాను మరియు క్రూసేడునకు హాజరైన ఇద్దరిలో ఒకరు ప్రభువునకు తన జీవితమును అప్పగించుకున్నాడు మరియు తరువాత నాతో కలసి ప్రభువుకొరకు పనిచేయుటకు తనను తాను సమర్పించుకున్నాడు.

ప్రస్తుతము దేవుడు వేలమంది కూడుకొను క్రూసేడులలో అనగా భారతదేశము మరియు ఇతర దేశాలలో ప్రకటించుటకు నన్ను లేవనెత్తాడు. దేవుని నామము మహిమపరచబడినది. దీనికొరకు, నేను ఎంతో ఓపికతో మరియు విశ్వాసముతో అనేక సంవత్సరములు వేచియుండవలసియుండెను.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, విఫలము అను ఓడలో మీరు ప్రయాణము చేయుచున్నారా? కష్టముతో కూడుకొనిన మీ పనులు మరియు ఉపవాస ప్రార్థనలు ఫలమును ఇవ్వడము లేదు అని మీరు ఆలోచించుచున్నారా? కొన్ని సార్లు దేవుడు మౌనముగా ఉంటాడు అనగా మనము గొప్ప నిరీక్షణ మరియు త్వరితముగా జవాబు రావాలి అని చాలా చురుకుగా ఉన్నప్పుడు ఆయన మౌనముగా ఉంటాడు, ఏలయనగా ఆయనపట్ల మనము కలిగియున్న విశ్వాసమును మరియు ఓపికను పరీక్షించుటకు.

నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును 1 పేతురు 1: 7.

దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

*************

6వ పేజి తరువాయి భాగము.......

యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగినవాడెవడు? యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకువాడే. తన యెడల యథార్థహృదయముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది...... (2వ దిన...... 16:9). దేవుడు యథార్థమైన తరమును అక్కఱగా కలిగి-యున్నాడు (లూకా 1:17). ....యుక్తమార్గము తప్పక నడుచుకొనువారికి ఆయన కేడెముగా ఉన్నాడు (సామెతలు 2:7). ......నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను (ఆదికాండము 6:9). ..... నేను సర్వశక్తిగల దేవుడను, నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము (ఆదికాండము 17:1). ....అందుకు యెహోవా నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు, భూమిమీద అతనివంటి వాడెవడును లేడు (యోబు 1:8).

అతని భార్య వచ్చి నీవు ఇంకను యథార్థతను వదలకయుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను (యోబు 2:9). .....నా యథార్థతనుబట్టి నీవు నన్ను ఉద్ధరించుచున్నావు నీ సన్నిధిని నిత్యము నన్ను నిలువబెట్టుదువు (కీర్తనలు 41:12). విశ్వాసమును బట్టి నా నిజమైన కుమారుడగు తిమోతికి....... ( 1 తిమోతి 1:2).

మొదట నోవహు ఒక్కడే తన తరములో నిందారహితుడిగా జీవించాడు. మనము కూడ మన చెడు తరములో నీతిమంతులముగా జీవించగలుగు-చున్నందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించబద్ధులమై యున్నాము. దేవుడు మనలో ప్రతి ఒక్కరికి వేరు వేరు తలాంతులను, వేరు వేరు స్వరములను, కృపను, అవకాశములను ఇస్తాడు. నేను ఒక్కడనే నా గదిలో ఉన్నప్పుడు, నేను దేవునికి ప్రార్థించుదును, మీరు నాతో ఉన్నందుకు మీకు వందనములు అని నేను నిన్ను స్తుతించుదును. మీరు నాతో లేకపోయినట్లయితే, వీటన్నిటిని నేను చేయలేకపోయి ఉండేవాడిని. ఆయన దైవిక శక్తి మరియు అభిషేకము వలననే మనము అటువంటి గొప్ప సంగతులను చేయగలుగుచున్నాము. మేము స్వస్థతను పొందుకొందుము. దేవుడు అతని యొక్క చెడు తరములో అతనిని నీతిమంతుడిగా చూడగలిగాడు. మనము కూడ నీతిమంతులముగా ఉండి మరియు దేవునితో నడుచు ఆశీర్వాదములను అనుభవించుచు ఆనందించగలము.

*******

మనము లోభులము కానప్పుడు, అన్ని వ్యవహారములలో సత్యముగా ఉన్నప్పుడు మరియు దేవునికి ఎల్లప్పుడు భయపడుచున్నప్పుడు, దేవుడు మనతో నడుస్తాడు. మనము ఒంటరిగా ఉన్నప్పుడు దేవుని సన్నిధిని అనుభవించ-గలము.

రెండవదిగా, దేవుడు నోవహును పిలిచి ఒక ఓడను కట్టమని అడిగాడు. అనేకులు ఈ విధముగా చెప్పుదురు- దేవుడు నన్ను పిలువనిమ్ము మరియు నాతో ప్రత్యేకముగా చెప్పనిమ్ము. అప్పుడు నేను ఆయనకు లోబడుదును. దేవుడు మనతో మాట్లాడాలి అంటే, మన చెవులు చాలా పదునుగా ఉండాలి మరియు మన హృదయము శుద్ధిగా ఉండాలి మరియు యథార్థముగా ఉండాలి. మనము లోకములోని అన్ని మోసములలో పాలుపంపులు పొందుచు మన మనస్సాక్షిని కలుషితము చేసుకొన్నప్పుడు ఆయన మనలను ఎన్నటికిని అభిషేకించడు మరియు మాట్లాడడు. మనము దేవుని పిల్లలుగా జీవించుచున్నప్పుడు, మనము ఆయన స్వరమును వినగలము, మనము దేవునికి భయపడి నీతిగా జీవించినట్లయితే, ఆయన సమస్త వ్యాధులను, సమస్యలను మరియు బాధలను తొలగించి ఆయన స్వరమును వినుటకు మనలను బలపరచును.

నేను నాజీవితములో దేవుని స్వరమును మూడు సార్లు చాలా స్పష్టముగా విన్నాను. అది ఎంతో చక్కని స్వరము. ఒకసారి ఆయన నా పేరును పిలుచుటను నేను విన్నాను. మరొకసారి, ఆయన నన్ను తన పరిచర్యకొరకు పిలిచాడు. మూడవసారి, నేను రోగముతో పండుకొని యున్నప్పుడు, ఆయన నాకు వాగ్దానము ఇచ్చి మాట్లాడాడు. ఈ అనుభవములను కాపాడుకొనుట అనేది చాలా కష్టము.

ప్రియమైన దేవుని పిల్లలారా, మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు (హెబ్రీ .... 6:10). ఆయన నీతిమంతుడైన దేవుడు. మీరు ఆయన యెదుట నీతిమంతులైనట్లయితే మరియు ఆయన యెదుట సామర్థ్యముగల మనుష్యులుగా మార్పు చెందినట్లయితే, ఆయన మీతో నిశ్చయముగా మీతో నడుచును. మీరు కూడ ఆయన స్వరమును వినగలరు. వీటన్నిటికి పైన, తన చిత్తమును నెరవేర్చుటకు ఆయన మీకు తన కృపను అనుగ్రహించును.

మనము ఆయన పనిలో కలిగియున్న సమర్పణను బట్టి దేవుని ఆశీర్వాదములు ఆధారపడి-యున్నాయి. మనము నిశ్చయముగా ఆయన స్వరమును వింటాము.

మూడవదిగా, నోవహు కూడ దేవుని నుండి ఉద్యోగమును పొందుకున్నాడు. దేవుని యొద్ద నుండి ఉత్తర్వులు పొందని సేవకులముగా మనము ఉండరాదు. మీరు దేవునికి పూర్తిగా సమర్పించుకొన్నప్పుడు, దేవుడు మీతో నడుచుటను మీరు చూస్తారు. ఆయన కృపలో మరియు ఆయన ప్రేమలో లేని కారణముచేత మనము ఆయన పనిని ప్రభావవంతముగా చేయుటలో విఫల-మగుదుము. మన స్వంత బుద్ధితో ఎప్పుడైతే మనము చేస్తామో, మనము ఓటములను ఎదుర్కొంటాము. అయితే మనము దేవుని చిత్తములో పనిచేసినప్పుడు, అది మనకు గొప్ప శక్తిని ఇస్తుంది.

తరువాత, దేవుడు మనలను అర్హులనుగా చేస్తాడు. కాబట్టి మనము నైపుణ్యములను అభివృద్ధి చేసుకుంటాము. ఆయన మన పనిలో కూడ మనకు బహుమానములను ఇస్తాడు. కొన్నిసార్లు కొంత మంది పరిచారకుల తలిదండ్రుల మాటలను మేము విన్నాము, నా కుమారుడు ప్రభువు పరిచర్యలో ఉండుట ప్రారంభము చేసినప్పుడు, అతడు ఏ విధముగా జీవిస్తాడు అని ఆశ్చర్యపోయాము. ప్రభువు రాజ్యము కొరకు పనిచేయువారు ఈలోకములో చాలా గొప్ప వ్యక్తులు. ఆయన రాజ్యము కొరకు పనిచేయువారిని ఆయన ఆశీర్వదించును. నోవహు దేవుని చేత ఇవ్వబడిన పనిని పూర్తిచేశాడు.

అనేకసార్లు, దేవునిచేత ఇవ్వబడిన ప్రణాళిక-లను అంగీకరించుటకు మనము అసమర్థుల-మవుచున్నాము. అది మన సామర్థ్యమునకు మించిన-దైతే, ఆశ్చర్యపోవుటకు మనము ప్రారంభము చేయుదుము. ఆయన మనలను ఏమి చేయుమని కోరుకొనుచున్నాడో అదే మనము చేయాలని ఆయన ఎదురుచూచుచున్నాడు. మనము ఏమి చేయాలని ఆయన కోరుకొనుచున్నాడో దానినే మనము ఖచ్చితముగా చేయాలి, అదే ఏదైనా కావచ్చును.

తుదకు, మనము నోవహును గురించి ఈ విధముగా చదువుదుము..... నోవహు అట్లు చేసెను, దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను (ఆది....6 : 22). ఆయన ప్రారంభము చేసినదానిని ఆయన పూర్తిచేయును. ఆయన మీ జీవితములో ప్రారంభము చేసినది, ఆయన నెరవేర్చును. ఆయన ఏ ఉద్దేశముతో అయితే మిమ్ములను పిలిచాడో, ఆయన దానిని నిశ్చయముగా నెరవేర్చును. దేవునికి ఎల్లప్పుడు భయపడుటకు మీరు మార్పుచెందాలి, దేవుని సన్నిధిలో నమ్మకముగా ఉండాలి. అబద్ధములు చెప్పవద్దు. అనేకులు సత్యమును మాట్లాడుటకు కోరుకొందురు. అయితే దానికి ముందు వారు అబద్ధమును చెప్పుదురు. దేవుడు అబద్ధికులను ఉపయోగించుకొనడు. లోభులు కానటువంటి ప్రజలుగా మీరు మార్పుచెందాలి. లోభత్వమును అసహ్యించుకొనుటకు ప్రయత్నించుము.

...యెహోవా మేలుచేయుటకు మీతోకూడ ఉండును (2వ దిన..... 19:11).

*********


**We're HIRING**

Qualified, Expeienced & Mission Minded Candidates for

Medavakkam

ST. PAUL'S MATRICULATION SCHOOL :

- PRINCIPAL
- TEACHERS (Social Science, KG etc.,)

for Head Office @ CHEPAUK :

- DTP OPERATORS
- COMPUTER OPERATORS (with Typing)
- DRIVERS

E.mail : samselvaraj333@gmail.com

97908 05460 / 044- 2852 8282


**చదువరులారా, శ్రద్ధతో గమనించండి!**

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!**

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA

PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in

Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : S. Sam Selva Raj |
| A/C No. | : 1023 2934 679 |
| IFSC | : SBIN 00 00 249 |
| SWIFT CODE | : SBI NIN BB 455 |

***2. Bank : ICICI Bank***

| | |
|---|---|
| Branch | : Anna Salai, Chennai-6 |
| Name | : Echo of His Call |
| A/C No. | : 6038 0502 2319 |
| IFSC | : ICIC 000 6038 |

***3. Bank : State Bank of India***

(This Account is for Tax Exemption for Indians only )

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : Echo of His Call Educational Trust |
| A/C No. | : 1023 2923 805 |
| IFSC | : SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS / 1 Patrika Channel"
on 6th AUGUST, 2024
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**